# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 237 | వరంగల్ | బుధవారం, 17 జూన్ 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# ఒక్క ఎకరం ఎండిపోనివ్వం

- సీఎం సహకారంతో అత్యధిక నిధులతో అభివృద్ధి పనులు
- కొంతమంది తలతోక లేకుండా మాట్లాడుతారు







**జఫర్ గడ్, పాలకుర్తి వాణి :** నా 32 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్కరి దగ్గర అయిన పనులు ఇస్తానని, పథకాలు ఇస్తానని ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపించినా ఇక్కడిక్కడే నా పదవికి రాజీనామా చేసి వెళ్ళిపోతానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ చేశారు. జఫర్ గడ్ మండలం తమ్మడపల్లి (జీ) గ్రామంలో హెల్త్ సెంటర్, సీసీ కెమెరాలు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా స్వయం ఉపాధి కూరగాయల నమూనా షెడ్డు, సీసీ రోడ్స్, వైకుంఠ రథం, రచ్చబండ వంటి అభివృద్ధి పనుల ప్రారంబోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల కోలాటాలు, డిజే పాటలతో గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. పదవ తరగతిలో మండల టాపర్ గా బాసరలో సిటు సాధించిన గాదె శ్రీజ అభినందించి 10వేల రూపాయల బహుమతి ప్రకటించారు. అలాగే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, కరాటేలో డాక్టరేట్ సాధించిన క్రీడాకారులను శాలువాతో సత్కరించి బహుమతులు ప్రదానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ్మడపల్లి (జీ) తీగారం గ్రామాలను అభివృద్ధి చెందిన గ్రామాల సరసన నిలిపే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. తమ్మడపల్లి (జీ) గ్రామానికి బిటీ రోడ్డు వచ్చిందన్న, పాఠశాల హై స్కూల్ గా అప్ గ్రేడ్ అయిందన్నా, సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయన్న కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వచ్చాయని తెలిపారు. 2004 నుండి 2023వరకు ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్ళు ఎం చేశారో మీ అందరికీ తెలుసని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు జరుగుతున్న కొంత మంది తల తోక లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. గత ఎమ్మెల్యే పని తీరు ఎలా ఉంది, ప్రస్తుతం నా పని తీరు ఎలా ఉందో ప్రజలు గమనించాలని సూచించారు. నిజాయితీగా పని చేసేవాళ్లను, పనులు, పథకాలు, పదవులు అమ్ముకున్న వాళ్ళను ఒకేలా చూడవద్దని అన్నారు. నా 32ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్కరి దగ్గర అయినా పనులు ఇస్తానని, పదవులు ఇస్తానని, పథకాలు ఇస్తానని ఒక్క రూపాయి తీసుకున్న ఇక్కడే నా పదవికి రాజీనామా చేసే వెళ్ళిపోతానని సవాల్ చేశారు. సీఎం సహకారంతో అభివృద్ధి పనులు రాకెట్ లా చేపడుతున్నానన్నారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**ఎంఈఓ నర్సయ్య**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని మండల విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రైమరీ విద్యార్థులకు నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి నరసయ్య గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, పాలకుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభ రాణి, ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు అక్షర అభ్యాసాన్ని దిద్దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం సదుపాయాలు, సౌకర్యాలు, విద్యార్థులకు ప్రభుత్వం పథకాలు అమలు చేసిందని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని ఇలాంటి అవకాశాలను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్,ఎం శ్రీనివాస్, విజేందర్, మంజుల, పాఠశాల చైర్మన్ దేశ బోయిన శ్రీలత,ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా, సి ఆర్ పి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ విజయవంతానికి
# బీఎల్ఓల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, పాలకుర్తి వాణి:** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ అధికారుల పాత్ర (బీఎల్ఓలు) కీలకం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు, బీఎల్ఓలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 25 నుంచి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (SIR Special Intensive Revision) ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. మరణించిన వారిని, శాశ్వతంగా వలస వెళ్లిన వారిని, డూప్లికేట్ ఓట్లను తొలగించి పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశమన్నారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని కలెక్టర్ సూచించారు. జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపిరాం, కిరణ్ ప్రకాష్, అన్ని మండలాల తహసీల్దార్లు, సూపర్వైజర్లు, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శ..

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ తండ్రి రిటైర్డ్ హెడ్మాస్టర్ గంట సోమ నరసయ్య మృతి చెందాగా, వారి నివాసానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషనన్ సభ్యురాలు చిట్యాల శ్వేత వెళ్లి, సోమనర్సయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బాల వికాస ఆధ్వర్యంలో
# అభివృద్ధి కమిటీ ఏర్పాటు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణ పథకంపై గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చెరిపెల్లి మమత అధ్యక్షత వహించగా బాలవికాస ఆదర్శ గ్రామ పంచాయతీల సీనియర్ కో ఆర్డినేటర్ వసంత హాజరయ్యారు. గ్రామాలలో మంచినీటి సరఫరా, చెరువుల పూడికతీత , వితంతు పెన్షన్లు వంటి సామాజిక కార్యక్రమాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఎటువంటి అభివృద్ధి పని అయినను ప్రజల భాగస్వామ్యం తోడ్పాటుపై ఆధారపడి ఉంటుందని అన్నారు.



అనంతరం తిరుమలగిరిలో వివిధ అభివృద్ధి పనులపై కమిటీలు వేశారు.అన్ని కమిటీలు కలిపి సమన్వయ గ్రామాభివృద్ధి కమిటీ వేశారు. ఉపాధ్యక్షులుగా కె.కరుణాకర్ ను నియమించారు.

# శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

**మోకుదెబ్బ రమేష్ గౌడ్**

**పాలకుర్తి వాణి, పర్వతగిరి :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గం పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామానికి చెందిన ధోనికెలా శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి మృతి చెందాడు..మృతుడు శ్రీనివాస్ గౌడ్ పార్థీహ దేహాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సందర్శించి పూలమాల నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో నర్సంపేట మోకుదెబ్బ మండల సోషల్ మీడియా ఇంచార్జీ మర్ద సతీష్ గౌడ్,దౌలత్ నగర్ గౌడ సంఘం సర్పంచ్ పుల్లూరి సారయ్య గౌడ్,తీగల వీరాస్వామి గౌడ్, ధోనికెలా సదానందం గౌడ్, రమేష్ గౌడ్, సమ్మయ్యగౌడ్, సుధాకర్ గౌడ్, కుమార్ గౌడ్, రాజు గౌడ్, దయాకర్ గౌడ్, చిన్న సుధాకర్ గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 19, 20న తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతాంగ ధర్నాలు

పాలకుర్తి వాణి, పాలకుర్తి : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూన్ 19,20 తేదీలలో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించే రైతాంగ ధర్నాలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు పాలకుర్తి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రైతాంగ ధర్నాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షురాలు బచ్చు శ్రీలత, ఇంద్రారెడ్డి, రాజు, పద్మ, ప్రభాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341